రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 363 | హైదరాబాద్ | మంగళవారం 17 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




సీఎం అయిన తర్వాత

## ఒమర్ అబ్దుల్లా వైఖరి మారింది: కాంగ్రెస్

3

## శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్..



3



## మీరు జేఎన్‌యూలో చదివినా..

నిర్మలాసీతారామన్‌పై ఖర్గే ఫైర్



## పార్లమెంటుకు జమిలి బిల్లు నేడే

### లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్ర మంత్రి మేఘ్వాల్

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)

జమిలి ఎన్నికల దిశగా కేంద్రం వడివడిగా అడుగులు వేస్తున్నది. ఈ మేరకు మంగళవారం లోక్‌సభలో రాజ్యాంగ(129వ) సవరణ బిల్లు-2024ను ప్రవేశ పెట్టనుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరనున్నారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి

- మిగతా 2వ పేజీలో



## సభ అజెండాను ఇప్పుడే నిర్ణయించండి

### సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

- నిర్ణయాధికారం స్పీకర్‌దేనన్న బీఏసీ
- సమావేశం నుంచి బీఆర్ఎస్ వాకౌట్
- భేటీ మధ్యలోనే వెళ్లిపోయిన అక్బరుద్దీన్
- శుక్రవారం వరకూ సభ జరిగే అవకాశం!

**శాసనసభ శీతాకాల సమావేశాలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలి? ఏయే అంశాలను చర్చకు తీసుకోవాలి? అన్నదానిపై నిర్ణయాధికారాన్ని శాసనసభ 'సభా సలహా సంఘం (బీఏసీ)' స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వదిలేసింది. శాసనసభ శీతాకాల సమావేశాల నిర్వహణ అజెండాను ఖరారు చేసేందుకు సోమవారం స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

శాసనసభ శీతాకాల సమావేశాల నిర్వహణ అజెండాను ఖరారు చేసేందుకు సోమవారం స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, వేముల

- మిగతా 2వ పేజీలో



రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం..

## జైలు టూరిజం

### కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ. 7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ

- మిగతా 2వ పేజీలో



అటవీమార్గంలో వెళ్లే అయ్యప్ప భక్తులకు

## ప్రత్యేక దర్శనం

శబరిమల అయ్యప్ప దేవాలయానికి చేరుకోవడానికి పుల్లుమేడు, ఎరుమేలి అటవీ మార్గాల్లో కాలినడకన ప్రయాణించే భక్తులకు త్వరిత దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు 'ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డ్' సోమవారం ప్రకటించింది. అటవీ దారుల్లో ప్రయాణించిన భక్తులకు 'ప్రత్యేక దర్శనం' సౌకర్యం కల్పించబోతున్నట్టు బోర్డ్ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ మీడియాకు తెలిపారు.

## విలియమ్సన్ సెంచరీ

8లో



## కాలంతో పరుగు!

### పోలవరం 2026 అక్టోబరుకే పూర్తవ్వాలి: సీఎం

- ప్రాజెక్టులో ప్రతి పనికీ కాల వ్యవధి.. నిర్దిష్ట కార్యాచరణ ప్రకటన
- జాప్యానికి తావులేకుండా పక్కా ప్రణాళిక
- ఇంజనీరింగ్ విభాగానికి అతిపెద్ద బాధ్యత

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)

పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 అక్టోబరు నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాలంతో పరుగులు తీస్తూ పనులు చేయాలని

- మిగతా 2వ పేజీలో



## అలా మొదలై..ఇలా వాయిదా..

### కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా విమర్శలు

- ప్రశ్నోత్తరాల తర్వాత పదే పది నిమిషాలు సాగిన అసెంబ్లీ
- సభ లోపలా బయటా గులాబీదళం నిరసనలు
- నేటికి వాయిదా

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ 'ఢీ అంటే ఢీ' అంటూ తలబడ్డాయి. ఇరు పార్టీలు ప్రతిష్టకుపోయాయి. పర్యాటక విధానంపై సర్కారు చర్చను ప్రారంభించగా, లగచర్ల రైతుకు బేడీలపై చర్చకు అనుమతించాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. బీఆర్ఎస్ నిరసనలు, నినాదాల మధ్య ప్రశ్నోత్తరాల అనంతరం పదే పది నిమిషాలు సభ నడిచింది. మధ్యాహ్నం 2.:30 గంటలకు ప్రారంభమైన సభ, 2:40కే వాయిదా పడింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పర్యాటక రంగంపై స్వల్పకాలిక

- మిగతా 2వ పేజీలో

# పార్లమెంటుకు జమిలి బిల్లు నేడే

(మొదటి పేజీ తరువాయి)



ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్లు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది.

### అసెంబ్లీ ఎన్నికలు వాయిదా వేసే వీలు

లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏదైనా అసెంబ్లీకి ఎన్నిక నిర్వహించలేని పరిస్థితుల్లో తర్వాత నిర్వహించే అవకాశం ఉండనుంది. ఈ మేరకు కేంద్రం ప్రవేశపెట్టనున్న జమిలి ఎన్నికల బిల్లులో కీలక ప్రొవిజన్ ఉంది. 'లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏదైనా అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించలేమని ఎన్నికల సంఘం భావించినప్పుడు, ఆ అసెంబ్లీకి తర్వాత ఎన్నికలు జరిపేలా ఉత్తర్వులు జారీ చేసేందుకు రాష్ట్రపతికి సిఫారసు చేయవచ్చు' అని రాజ్యాంగ(129వ) సవరణ బిల్లులోని సెక్షన్ 2లోని సబ్ క్లాజ్ 5లో పొందుపరిచారు. కాగా, లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు వీలుగా కేంద్ర మంత్రివర్గం రెండు బిల్లులను తాజాగా ఆమోదించిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు జరపాలనే అంశాన్ని కేంద్రం తాత్కాలికంగా పక్కన పెట్టింది.

### జమిలి ఎప్పుడు? రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

మంగళవారం లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ క్రమంలో అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.



# అందుకు చంద్రబాబే బాధ్యుడు.. ఏపీ సీఎం వ్యాఖ్యలపై అంబటి కౌంటర్

వైసీపీ ప్రభుత్వం అసమర్థతతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిందని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు అనేక అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అవగాహనరాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. అసలు పోలవరం ప్రాజెక్టును ప్రారంభించింది.. కట్టాలనుకున్నది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అంబటి రాంబాబు తెలిపారు. కానీ పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారని విమర్శించారు. కేంద్రం కట్టాల్సిన ఈ ప్రాజెక్టును.. బతిమిలాడి మేమే కడతామని చెప్పి తెచ్చుకున్నారని తెలిపారు. ఇది చంద్రబాబు చేసిన చారిత్రాత్మక తప్పిదమని అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అంబటి రాంబాబు అన్నారు. స్పిల్‌వే గేట్లు కూడా అమర్చామని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

# సభ అజెండాను ఇప్పుడే నిర్ణయించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంత్‌రెడ్డి, మజ్లిస్ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ శాసనసభాపక్ష ఉప నేత పాయల్ శంకర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో చర్చకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్, బీజేపీ, సీపీఐ సభ్యులు ఆయా పార్టీల తరఫున అంశాలను ప్రతిపాదించారు. సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని హరీశ్‌రావు ప్రతిపాదించగా.. 30 రోజుల పాటు జరపాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రోజూ జీరో అవర్‌ను చేపట్టాలని కూడా బీఆర్ఎస్ సభ్యులు ప్రతిపాదించారు. అయితే ఆయా పార్టీలు ప్రతిపాదించిన అంశాలను స్పీకర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. సభ ఎన్నిరోజులు నిర్వహించాలన్నదానితో పాటు చర్చించాల్సిన అంశాలపైనా సమావేశంలోనే నిర్ణయం తీసుకోవాలని హరీశ్ పట్టుబట్టారు. హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానుండడం, క్రిస్మస్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని శ్రీధర్‌బాబు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సభను ఎన్ని రోజులు నిర్వహించారని నిలదీశారు. ఈ క్రమంలో సుదీర్ఘంగా సమావేశం జరుగుతుండడం, అజెండా ఖరారవకపోవడంపై అసహనం చెందిన అక్బరుద్దీన్ ఒవైసీ సమావేశం నుంచి వెళ్లిపోయారు. బీఏసీలో సభ్యులు సలహా ఇవ్వాలని, నిర్ణయం స్పీకర్ తీసుకుంటారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ క్రమంలో లగచర్ల అంశంపై సభలో చర్చ చేపట్టాలని, ఇతర అంశాలపైనా అజెండాను ఖరారు చేయాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. అదానీ టీ షర్టులతో రాహుల్‌గాంధీ పార్లమెంటుకు వెళ్లారని, ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ సభ్యులు అదానీ బొమ్మ ఉన్న టీ షర్టును వేసుకుని వస్తే సభలోకి అనుమతించలేదని హరీశ్ బీఏసీ దృష్టికి తెచ్చారు. సభ నిబంధనల ప్రకారం ప్లకార్డులు ప్రదర్శించడం, అదానీ బొమ్మ ఉన్న టీ షర్టులతో సభలోకి రావడం నిషిద్ధమని, అందుకే అనుమతించలేదని కాంగ్రెస్ సభ్యులు చెప్పారు. బీఏసీ జరగకుండానే సభలో రెండు బిల్లులు ఎలా ప్రతిపాదిస్తారని హరీశ్ ప్రశ్నించారు. అలాగే సభ జరుగుతున్న సమయంలో భూమి లేని వారికి రూ.12 వేల సాయం పథకాన్ని భట్టివిక్రమార్క ఎలా ప్రకటిస్తారని నిలదీశారు. సభలో 9 అంశాలను చర్చకు ప్రతిపాదించిన హరీశ్.. లగచర్ల అంశంపై మంగళవారం చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. అజెండాను స్పీకరే ఖరారు చేస్తారని శ్రీధర్‌బాబు స్పష్టం చేయడంతో నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రొటోకాల్ ఉల్లంఘనలపైనా చర్చకు రాగా.. ఇకపై అలాంటివి జరగకుండా చూసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు.

### అది స్పీకర్ నిర్ణయిస్తారు: భట్టి

అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ సమావేశం జరిగిందని, బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు సరిగా లేదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. "అసెంబ్లీ ఎన్ని రోజులు నడపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారు. పదేళ్లు పాలించిన వారికి అది కూడా తెలియదా? హరీశ్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎట్లా? గత ప్రభుత్వం ఏం చేసిందన్నది నాకు తెలియదా? ఇప్పుడు కూడా అప్పటిలాగే సభ ఎన్ని రోజులు జరపాలన్నది స్పీకరే నిర్ణయిస్తారు" అని చెప్పారు. శాసనసభను ఎన్ని రోజుల పాటు నిర్వహించనున్నదీ స్పీకర్ మంగళవారం సభలో ప్రకటిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. వారం పాటు సభ జరిగే అవకాశం ఉందన్నారు.

### బీఏసీ అంటే.. బిస్కెట్ చాయ్ భేటీ కాదు: హరీశ్

సభను ఎన్ని రోజులు నడుపుతామన్నది స్పష్టం చేయకపోవడంతో బీఏసీ సమావేశం నుంచి తాము వాకౌట్ చేశామని హరీశ్ చెప్పారు. కనీసం 15 రోజులు సభను నడపాలని కోరామన్నారు. ఏయే అంశాలపై చర్చ చేపడతారన్నదీ తేల్చలేదని, దీంతో ఇది చాయ్, బిస్కెట్ సమావేశం కాదంటూ బయటికి వచ్చేశామని మీడియాతో చెప్పారు. ఒకరోజు ప్రభుత్వం ప్రతిపాదించిన అంశంపై, మరో రోజు విపక్షం సూచించిన అంశంపై చర్చించడం సంప్రదాయమని, ఇందులో భాగంగా మంగళవారం లగచర్ల అంశంపై చర్చ చేపట్టాలని కోరినట్లు తెలిపారు.



# రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం.. జైలు టూరిజం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు.



# అలా మొదలై..ఇలా వాయిదా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

చర్చకు అనుమతించగా ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పదేండ్లల్లో పర్యాటక రంగ అభివృద్ధికి సరైన విధానం రూపొందించలేదన్నారు. ఆదాయమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా కొత్త విధానాన్ని అమలుచేయనున్నామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పను, చిప్పను తెలంగాణ ప్రజల చేతికిచ్చిందని వ్యాఖ్యానించారు. వినోదంతోపాటు ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పర్యాటక విధానంపై చర్చించాలని సభకు సూచించారు. సభ్యులు సభ సజావుగా నడవటానికి సహకరించాలని కోరారు. అనంతరం జూపల్లి మరింత వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు అడుగడుగునా అడ్డు తగిలారు. లగచర్లపై చర్చకు పట్టుబడుతూ నినాదాలతో హోరెత్తించారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకుంటూ సభా మర్యాదను కాపాడాలని బీఆర్ఎస్ నేతలు కె.తారకరామారావు, టి. హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డిని కోరారు. రూల్‌బుక్ అందరమూ కలిసే తయారుచేసుకున్న సంగతిని గుర్తు చేశారు.

### ప్లకార్డులు తేవడం సరికాదు :స్పీకర్ గడ్డం ప్రసాద్

సభకు ప్లకార్డులు తేవడం సరికాదనీ, నినాదాలు చేయడాన్ని తప్పుబట్టారు. అందరూ కూర్చోవాలని పదే పదే విజ్ఞప్తి చేశారు. కాగా బీఆర్ఎస్ సభ్యులు సీట్ల దగ్గర ఉండే నిరసన తెలుపుతుండగా, స్పీకర్ మార్షల్స్‌ను పిలిచారు. సభ్యుల దగ్గర ఉన్న ప్లకార్డులు తీసుకోవాలని ఆదేశించారు. మార్షల్స్ ఆ ప్రయత్నం చేస్తుండగానే బీఆర్ఎస్ సభ్యులు మార్షల్స్‌ను నెట్టుకుంటూ స్పీకర్ పోడియం దగ్గరకు చేరుకుని మళ్లీ నిరసనకు పూనుకున్నారు. స్పీకర్ పోడియంకు కుడివైపు హరీశ్‌రావు ప్లకార్డుతో వెళ్లగా, ఎడమవైపు కేటీఆర్ మిగతా సభ్యులతో ఆందోళనకు దిగారు. లగచర్ల రైతుకు బేడీలు వేయడం షేమ్ షేమ్ అన్నారు. రైతులకు కరెంటు షాకులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం..దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది జరుగుతుండగానే, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 2:40 గంటలకు సభలోకి అడుగుపెట్టారు. సభా పరిణామాలను గమనిస్తూ కూర్చున్నారు. ఒకవైపు నిరసన, మరోవైపు మంత్రి జూపల్లి ప్రసంగం నడుస్తుండగానే మధ్యలో స్పీకర్ జోక్యం చేసుకుని సభను మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

### మీడియా పాయింట్ వద్ద నిరసన

అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం బీఆర్ఎస్ సభ్యులంతా నినాదాలు చేసుకుంటూ మీడియా పాయింట్ వద్దకు వచ్చారు. అప్పటికే కాంగ్రెస్ సభ్యులు మీడియాతో మాట్లాడుతుండటంతో కొద్దిసేపు ఆగాల్సి వచ్చింది. కేటీఆర్, హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు నినాదాలు చేస్తూ దాదాపు అరగంటపాటు నిరసన తెలిపారు. లాఠీ రాజ్యం, లూటీ రాజ్యం, దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, రైతులకు బేడీలు.. మంత్రులకు జల్సాలు అంటూ నినాదాలు చేశారు. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లగచర్లలో భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా ? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రేవంత్‌రెడ్డి పారిపోయారని విమర్శించారు. అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభనూ, ప్రజలనూ తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. రైతులు ఇబ్బంది పడుతుంటే టూరిజంపై చర్చ అవసరమా ? అని అడిగారు. సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు%ా%ఎక్కే విమానం, దిగే విమానం తప్ప ఒక్క పైసా తేలేదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అలాగే సభాహక్కుల కింద నోటీసు ఇచ్చినట్టు చెప్పారు. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి నోటీసులిస్తే అప్పటి స్పీకర్ చర్చకు అనుమతి ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు ఆర్‌బీఐ నివేదికలో తేటతెల్లమైందని' అని స్పష్టం చేశారు.

# కాలంతో పరుగు!

(మొదటి పేజీ తరువాయి)



ఆకాంక్షిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్దిష్ట గడువులోగా వాటిని పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించామని ప్రకటించారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు క్షేత్రాన్ని సందర్శించిన ఆయన.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి.. తర్వాత అధికారులతో సమీక్షించారు. పనులు పరుగులు తీయించేలా దిశానిర్దేశం చేశారు. మీడియాతోనూ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర జీవనాడి అని, ఈ ప్రాజెక్టును నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీతో చర్చించామని నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని 2026 నాటికి పూర్తి చేయబోతున్నామని ధీమాగా చెప్పారు. డయాఫ్రం వాల్, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారని తెలిపారు. దెబ్బతిన్న వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ పనులు జనవరి 2వ తేదీన మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. అందుకు అవసరమైన యంత్ర సామగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. వాల్ నిర్మాణం 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 2014-19 మధ్య తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా ప్రాజెక్టుకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదని దుయ్యబట్టారు. రూ.2,400 కోట్ల నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తెలియజేసి మొదటి దశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు సాధించామన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వల్ల రూ.15 వేల కోట్ల నష్టం వచ్చిందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తయితే ఆ లాభం కూడా వచ్చి ఉండేదని, అది కూడా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 'అప్పట్లో డయాఫ్రం వాల్ రూ.440 కోట్లతో పూర్తి చేస్తే ప్రస్తుతం అది 990 కోట్లు ఖర్చు కానుంది. శాండ్ ఫిల్లింగ్‌కు రూ.350 కోట్లు అవుతుంది. కేంద్రం నుంచి రూ.8,242 కోట్లు వస్తే అందులో రూ.2,342 కోట్లు దారి మళ్లించారు. ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయి.ప్రాజెక్టు నిర్మాణంపై నిపుణులతో వర్క్‌షాపు కూడా నిర్వహించాం' అని తెలిపారు. డిజైన్ల ఆమోదం, అనుమతులు, ఇతరత్రా అవసరాలపై ముందుచూపుతో వ్యవహరించాలని స్పష్టంచేశారు. నిర్దిష్ట కార్యాచరణ ప్రకటన ద్వారా పనులు శరవేగంగా పూర్తిచేసే అతిపెద్ద బాధ్యతను ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించారు . గైడ్‌బండ్ కుంగడానికి, నష్టం జరగడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించగా.. గత ప్రభుత్వం నష్టం చేసి ఇప్పటికీ బుకాయిస్తూనే ఉందని, డయాఫ్రం వాల్ అంటే తెలియని వ్యక్తులు నాటి ప్రభుత్వంలో ఉన్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. గత పాలకులకు ప్రజలు తగిన శిక్ష విధించారని.. 11 సీట్లే ఇచ్చారని చెప్పారు. కానీ ప్రాజెక్టు పూర్తిగాకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని రికవరీ చేయలేం కదా అని వ్యాఖ్యానించారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి. దానిని పూర్తి చేయాలన్న తలంపుతో 30 సార్లు పోలవరం వచ్చాను. 80 సార్లు వర్చువల్‌గా సమీక్షించా. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసింది. రివర్స్ టెండరింగ్ పేరుతో నాటి సీఎం జగన్ అప్పటి కాంట్రాక్టరుకు నోటీసులిచ్చి బయటకు పంపేశారు. అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యంతో ప్రాజెక్టు పనులన్నీ నాశనం చేశారు. 2020లో కాఫర్‌డ్యాం గ్యాప్‌ను పూడ్చకపోవడంతో భారీ వరదకు డయాఫ్రం వాల్ దెబ్బతింది. 2019లో మేం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లుగా మారాయి. వాటిని జగన్ ప్రభుత్వం పొడిచేసి నాశనం చేసింది. పోలవరం ఎత్తు తగ్గించాలని కేంద్రానికి ఎవరు లేఖలు రాశారు.. ఎవరు ఒప్పుకొన్నారు..? సిగ్గులేకుండా ఇప్పటికీ మాట్లాడుతున్నారు. నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ప్రాజెక్టును 45.75 మీటర్ల ఎత్తున నిర్మించేందుకే మేం శ్రమిస్తున్నాం.



## మీరు జేఎన్‌యూలో చదివినా.. నిర్మలాసీతారామన్‌పై ఖర్గే ఫైర్

రాజ్యాంగంపై రాజ్యసభలో వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై.. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు అయి ఉండవచ్చు, ఆర్థిక నిపుణురాలే కావచ్చు.. కానీ ఆమె తీరు మాత్రం సరిగా లేదని ఖర్గే విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీలను బీజేపీ కించపరుస్తున్నదని, బీజేపీ పాలనలో ప్రజ్వాస్వామ్యం ప్రమాదంలో పడిందని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ విభజన సూత్రాన్ని నమ్ముతున్నదని, కానీ ప్రజలకు కావాల్సింది మాత్రం స్వేచ్ఛ, సమానత్వమని చెప్పారు. దేశం కోసం బీజేపీ నేతలు ఎప్పుడూ పోరాటం చేయలేదని, అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శలు గుప్పించారు. బీజేపీ రాజ్యాంగానికి అనుకూలమా.. వ్యతిరేకమా..? అని ప్రశ్నించారు. జాతీయ జెండాను, రాజ్యాంగాన్ని బీజేపీ ఏనాడు గౌరవించలేదని, అలాంటి వాళ్లు ఇప్పుడు రాజ్యాంగం గురించి మాకు పాఠాలు చెబుతుండటం వింతగా ఉందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం బలోపేతానికి గత 11 ఏళ్లలో ప్రధాని మోదీ ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీజేపీ నేతలు అబద్ధాలతో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.



## ట్రాక్టర్లపై ర్యాలీగా శంభూ బార్డర్‌కు రైతులు..

కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. ఇవాళ పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్ధతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.



## కార్బన్ మోనాక్సైడ్ పీల్చి.. జార్జియా స్కీయింగ్ రిసార్టులో 12 మంది మృతి

జార్జియా దేశంలోని స్కీయింగ్ రిసారు లో విషాద ఘటన చోటుచేసుకున్నది. కార్బన్ మోనాక్సైడ్ విషపూరిత వాయువు పీల్చడం వల్ల 12 మంది మృతిచెందారు. వీరిలో 11 మంది విదేశీయులు, ఓ జార్జియా దేశస్తుడు ఉన్నారు. గుదౌరి ప్రాంతంలో ఉన్న ఓ రెస్టారెంట్ వద్ద ఘటన జరిగింది. నిద్రించే స్థలంలో మృతదేహాలను గుర్తించారు. మాజీ సోవియేట్ ప్రాంతమైన జార్జియాలో ఆ స్కీయింగ్ రిసార్టు ఉన్నది. విద్యుత్తు అంతరాయం ఏర్పడిన సమయంలో.. బిల్డింగ్‌లో ఉన్న ఆయిల్ పవర్ జనరేటర్‌ను స్టార్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇండియన్ రెస్టారెంట్ ఉన్న బిల్డింగ్ రెండవ ఫ్లోర్‌లో మృతదేహాలను గుర్తించారు. ఈ ఘటన పట్ల దర్యాప్తు ప్రారంభించారు. అయితే మృతుల వివరాలను ఇంకా వెల్లడించలేదు.

## జాకీర్ హుస్సేన్ ఓ మ్యూజిక్ జీనియస్: ప్రధాని మోదీ



తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకు వచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరిమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

# శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్..

### ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన



భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలని, ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి పెట్టుబడి ఆధారిత వృద్ధి అవసరమని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఫిజికల్, డిజిటల్, ఎనర్జీ కనెక్టివిటీ అనేవి ఇరుదేశాల ఆర్థిక సంబంధాలకు మూల స్తంభాలుగా ఉండాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిసిటీ గ్రిడ్ కనెక్టివిటీ, మల్టీ ప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని, దీని ద్వారా శ్రీలంకకు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పారు. భారత్-శ్రీలంక దేశాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు రామేశ్వరం-తలైమానార్ మధ్య ఫెర్రీ సర్వీస్‌లను ప్రారంభించనున్నట్లు మోదీ ప్రకటించారు. ఇరుదేశాల భద్రతా ప్రయోజనాలు పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయని, అందుకే రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలని తాము నిర్ణయించామని, ఇప్పటికే హైడ్రోగ్రఫీ సహకారం కోసం ఒప్పందం కూడా కుదిరిందని ఆయన తెలిపారు. ఇద్దరు దేశాధినేతల మధ్య మత్స్యకారుల సమస్యలు కూడా చర్చకు వచ్చాయి. మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన అంశంలో మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు. తమిళుల సమస్యలపైనా ఇరువురు నేతలు చర్చించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని భారత్ ఆశిస్తోందని మోదీ చెప్పారు. భారత్ ఇప్పటివరకు శ్రీలంకకు 5 బిలియన్ డాలర్ల విలువైన గ్రాంట్లు, క్రెడిట్ లైన్స్ ఇచ్చిందని ప్రధాని వెల్లడించారు. దిసనాయకే మాట్లాడుతూ.. శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇదే తన తొలి విదేశీ పర్యటనని, భారత్‌లో పర్యటించడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లను డిజటలైజ్ చేయడంలో భారత్ అద్భుతమైన విజయాన్ని సాధించిందని, శ్రీలంక కూడా ఇదే బాటలో నడుస్తోందని చెప్పారు. శ్రీలంకకు భారత్ మద్దతు ఉంటుందని మోదీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సీఎం అయిన తర్వాత ఒమర్ అబ్దుల్లా వైఖరి మారింది: కాంగ్రెస్



ఈవీఎంలపై కాంగ్రెస్ తీరును తప్పుబట్టిన జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాపై ఆ పార్టీ ఎదురుదాడి చేసింది. సీఎం అయిన తర్వాత ప్రతిపక్షాలకు సంబంధించిన సమస్యలపై ఆయన వైఖరి మారిందని కాంగ్రెస్ విమర్శించింది. ఒక ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ ఖండించారు. 'ఈవీఎంలకు వ్యతిరే కం గా మాట్లాడింది సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ (ఎస్పీ) , శివసేన (యూబీటీ)లే. ఒమర్ అబ్దుల్లా దయచేసి మీ వాస్తవాలను పరిశీలించండి. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ తీర్మానం ఈసీఐని మాత్రమే స్పష్టంగా సూచించింది. సీఎం అయిన తర్వాత భాగస్వామ్య పార్టీల పట్ల ఈ విధానం ఎందుకు?' అని ఎక్స్ పోస్ట్‌లో ప్రశ్నించారు. కా గా, ఒమర్ అబ్దుల్లా ఆదివారం పీటీఐకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ తరచూ విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో స్థిరంగా ఒక విధానానికి కట్టుబడి ఉండాలని అన్నారు. గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారు. ఓటింగ్ పద్ధతిపై నమ్మకంలేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు స్పందించింది.

## లా ప్రాక్టీస్ చేస్తూనే జర్నలిస్టుగా పనిచేయరాదు

ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులు పార్ట్ టైమ్‌గా కాని, ఫుల్‌టైంగా కాని ఏకకాలంలో జర్నలిస్టులుగా పనిచేయరాదని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) సోమవారం సుప్రీంకోర్టుకు తెలియచేసింది. బీసీఐ నిబంధనల్లోని 49వ నిబంధనను బీసీఐ ఉటంకించగా జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. మొహమ్మద్ కమ్రాన్ అనే న్యాయవాది వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ అంశం తెరపైకి వచ్చింది. కమ్రాన్ న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తూనే ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పనిచేస్తున్న విషయం కోర్టు దృష్టికి వచ్చింది. జర్నలిజాన్ని పూర్తిగా వదిలిపెట్టానని, న్యాయవాదిగానే కొనసాగుతున్నానని కమ్రాన్ అఫిడవిట్ దాఖలు చేశారు.



## ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించండి: టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ

ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా బాటను మరో పార్టీ అనుసరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం)పై వస్తున్న ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఖండించింది. ఈవీఎంలపై అనుమానం ఉన్నవారు వాటిని ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలని టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సవాల్ చేశారు. ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తే వ్యక్తుల వద్ద ఏమైనా సమాచారం ఉంటే ఎన్నికల కమిషన్ (ఈసీ)కు డెమో చూపించాలని అన్నారు. కాగా, ఈవీఎం ర్యాండమైజేషన్, నమూనా పోలింగ్, కౌంటింగ్ సమయాల్లో సిబ్బంది, పార్టీల ప్రతినిధులు సరిగా పని చేస్తే ఈ ఆరోపణల్లో వాస్తవం ఉందని తాను అనుకోవడం లేదని మమతా బెనర్జీ మేనల్లుడైన అభిషేక్ బెనర్జీ అన్నారు. 'ఇప్పటికీ ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా భావిస్తే, ఎన్నికల కమిషన్‌ను వారు కలవాలి. ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలి. కేవలం యాదృచ్ఛిక ప్రకటనలు చేయడం ద్వారా ఏమీ చేయలేం' అని వ్యాఖ్యానించారు.

# నెహ్రూ లేఖలపై వివాదం

- తిరిగివ్వాలని రాహుల్‌ను కోరిన పీఎంఎంఎల్
- లేఖలను ఎందుకు దాస్తున్నారని బీజేపీ ప్రశ్నలు
- ఎడ్వినా సహా ప్రముఖులకు నెహ్రూ ఉత్తరాలు
- 51 బాక్సుల్లో సోనియా గాంధీకి చేరిన పత్రాలు?



దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు చెందిన 80 ఏండ్ల నాటి పత్రాలు, లేఖలపై వివాదం రాజుకుంది. ఈ పత్రాలను తిరిగి అప్పగించాలని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఆమె కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రుల మ్యూజియం, గ్రంథాలయం (పీఎంఎంఎల్) కోరింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో సోనియా గాంధీకి, ఈ నెల 10న రాహుల్ గాంధీకి పీఎంఎంఎల్ సభ్యుడు రిజ్వాన్ కద్రి లేఖలు రాశారు. నెహ్రూకు చెందిన లేఖలను పీఎంఎంఎల్‌కు తిరిగి అప్పగించాలని లేదా జిరాక్స్‌లు కానీ, స్కాన్డ్ కాపీలు కానీ ఇవ్వాలని రాహుల్ గాంధీని పీఎంఎంఎల్ సభ్యులు రిజ్వాన్ కద్రి కోరారు. ఇవి పీఎంఎంఎల్‌లో ఉంటే పరిశోధకులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కాగా, రిజ్వాన్ లేఖపై సోనియా, రాహుల్ నుంచి స్పందన రాలేదని తెలుస్తున్నది.

### సోనియా గాంధీ వద్ద నెహ్రూ లేఖలు?

20వ శతాబ్దపు దేశ, విదేశీ ప్రముఖులకు నెహ్రూ రాసిన ఉత్తరాలను పీఎంఎంఎల్ నుంచి తీసుకెళ్లారని కద్రి పేర్కొన్నారు. భారతదేశ చివరి బ్రిటన్ వైశ్రాయ్ మౌంట్‌బాటన్ భార్య ఎడ్వినా మౌంట్‌బాటన్, శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో పాటు జయప్రకాశ్ నారాయణ్, పద్మజ నాయుడు, విజయలక్ష్మీ పండిత్, అరుణ అసఫ్ అలీ, బాబు జగ్జీవన్‌రామ్, గోవింద్ వల్లభ్ పంత్ వంటి ప్రముఖులకు నెహ్రూ రాసిన ఉత్తరాలు ఇందులో ఉన్నట్టు కద్రి తెలిపారు. 51 డబ్బాల్లో ఉన్న ఈ లేఖలను నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ(ఎన్‌ఎంఎంఎల్)కి 1971లో జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఫండ్ అప్పగించింది. 2008లో సోనియా గాంధీ విజ్ఞప్తి మేరకు వీటిని ఎన్‌ఎంఎంఎల్ ఆమెకు అప్పగించినట్టు తెలుస్తున్నది. ఎన్‌ఎంఎంఎల్‌ను అందరి మాజీ ప్రధానుల మ్యూజియంగా విస్తరించి ఇటీవల కేంద్రం పీఎంఎంఎల్‌గా పేరు మార్చిన సంగతి తెలిసిందే.

### నెహ్రూ లేఖపై మోదీ తప్పుదోవ పట్టించారు: ఖర్గే

రిజర్వేషన్లపై రాష్ట్రాలకు నెహ్రూ రాసిన లేఖపై ప్రధాని మోదీ వాస్తవాలను వక్రీకరించారని, దేశాన్ని తప్పుదోవ పట్టించారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మోదీ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యా ంగంపై చర్చ సందర్భంగా.. 1947-52 మధ్య ఎన్నికైన ప్రభుత్వం లేకపోయినా కాంగ్రెస్ అక్రమంగా రాజ్యాంగాన్ని సవరించిందని, ఇందుకోసం రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారని మోదీ ఆరోపించారు. అయితే, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల కోసమే రాజ్యాంగ సభ సభ్యులు రాజ్యాంగ సవరణ చేశారని, ఇందుకోసమే సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని ఖర్గే చెప్పారు.

### నెహ్రూ లేఖలను ఎందుకు దాస్తున్నారు?: బీజేపీ

నెహ్రూ లేఖలను దాచేందుకు గాంధీ కుటుంబం ఎందుకు ప్రయత్నిస్తున్నదో దేశానికి తెలియాలని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పేర్కొన్నారు. ఇవేమీ వ్యక్తిగత ఆస్తులు కాదని, దేశానికి చెందిన చారిత్రక పత్రాలని ఆయన అన్నారు. ఈ ఉత్తరాలు ప్రజల్లో ఉండొద్దని గాంధీ కుటుంబం ప్రయత్నిస్తుండటానికి కారణమేంటని? వాటిల్లో ఏముంది? అని ఆయన ప్రశ్నించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆత్మకథ నుంచి కొంత భాగాన్ని సైతం పాత్ర షేర్ చేశారు. 'నెహ్రూను లార్డ్ మౌంట్‌బాటన్ బాగా ఆకట్టుకున్నాడు. బహుశా లేడీ మౌంట్‌బాటన్ ప్రభావం అంతకంటే ఎక్కువే ఉండొచ్చు' అని అందులో రాసి ఉంది. తద్వారా నెహ్రూ, ఎడ్వినా మౌంట్‌బాటన్ మధ్య సంబంధాన్ని పాత్ర పరోక్షంగా ప్రశ్నించారు.

# కార్మిక రత్న జాతీయ అవార్డు అందుకున్న రాసూరి శంకర్..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 16**

చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీకి చెందిన సింగరేణి కార్మిక నేత ఆల్ ఇండియా ఎస్ సి ,ఎస్ టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సింగరేణి బ్రాంచ్ అధ్యక్షులు రాసూరి శంకర్ కు బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ వారు అత్యంత ప్రతిష్టాత్మక కార్మిక రత్న జాతీయ అవార్డును దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ భవన్ లో దివంగత నేత బహుజన సమాజ్ పార్టీ జాతీయ నాయకులు కాన్షీ రామ్ సోదరీమణి బీబీ స్వరణ్ కౌర్ జీ, ఢిల్లీ శాసనసభ్యులు వికేష్ రవిజీ, మున్వీర్ సింగ్ పర్చా ల చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేయటంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు, సామాజిక కార్యకర్తలకు , రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ ఐదవ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ కు దేశవ్యాప్తంగా ఇరవై ఏడు రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి కార్మిక నేత రాసూరి శంకర్ కార్మిక వర్గానికి చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మక కార్మిక రత్న జాతీయ అవార్డును ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ఓబి వర్కర్లకు శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.అవార్డు గ్రహీత రాసూర్ శంకర్ కి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి వర్కర్లకు మరింత చేరువయ్యే విధంగా తన సేవలను మరింత విస్తృతపరిచే విధంగా వారి హక్కుల సాధనకై తన టీం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. అవార్డును తన అమ్మానాన్నలకు అంకితం ఇస్తున్నట్లుగా శంకర్ తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయ అవార్డుతో తనను సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ సంస్థకు జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ కి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాసూరి శంకర్ కి కార్మిక రత్న జాతీయ అవార్డు అందజేయటం పట్ల చరవాణిలో శంకర్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు ఈ అవార్డు అందజేసిన కార్యక్రమంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్ర మణియన్ ,తెలంగాణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి శంకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయ గోశాలకు పశుగ్రాసం అందజేత

**ఎండపల్లి, డిసెంబర్ 16( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలోని అంబారీపేట గ్రామానికి చెందిన రాయించు సత్య- ప్రభాకర్ దంపతులు ధర్మారం మండల కేంద్రంలోని హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలోని గోశాలకు ఆదివారం పశుగ్రాసం ( ట్రాక్టర్ గడ్డి) అందజేసి తమ ఉదారత బావాన్ని చాటుకున్నారని ఆలయ వ్యవస్థాపకులు,చైర్మన్ తాటిపెల్లి ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా గోమాత ఆశీస్సులు ఎల్లవేళలా రాయించు ప్రభాకర్ కుటుంబ సభ్యులందరికీ కలగాలని తాటి పెల్లి ఈశ్వర్ పేర్కొన్నారు.



## స్నేహితుని మృతి

### సంతాపం తెలిపిన తోటి విద్యార్థులు

**భీమదేవరపల్లి,డిసెంబర్ 15( ప్రజా తీర్పు విలేఖరి )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో 1986. 87 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొడపర్తి వీరయ్య ఇటీవల మృతిచెందగా సహ విద్యార్థులు మల్లారంలోని అతని ఇంటికి వెళ్లి ఆయన భార్య పద్మను పరామర్శించారు ఆమెకు 5000 రూపాయలు ఇచ్చి ఓదాచారు.ఈ కార్యక్రమంలో అరకాల విక్రమ్ కుమార్, మద్ది సంపత్,మిఠాయి రాంబాబు,వంగపల్లి శ్రీనివాస్,గంజి రాజమౌళి, సర్వేయర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 16**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## శ్రీ శిశుమందిర్ లో 2025 క్యాలెండర్ విడుదల

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 16 )**

స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగరంలో 2025 ఆంగ్ల సంవత్సర%శీ% క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులు పురుమల్ల శ్రీనివాస్, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకార్యదర్శి కొండ గంగాధర్, కరినగర్ విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సభ్యులు ఉమ్మె%శీ%తుల రఘురాంరెడ్డి, తాటి రాజేశ్వరరావు, రాపర్తి శ్రీనివాస్, స్తంభంకాడి గంగాధర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.





## సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి – ఎస్ టి యు టీఎస్

**ప్రజాతీర్పు , 16 డిసెంబర్ 2024**

( రమేష్ వంగల – బ్యూరో ఇంచార్జి జగిత్యాల )

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని ఎస్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఏడవ రోజు సోమవారం దీక్ష శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేరే వరకు వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, రిటైర్డ్ ఎంఈఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన**

తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ అన్యాయానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని వింగ్ ల సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలం చెందిన ఓ వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన కదరి రాజశేఖర్ అనే వ్యక్తి అతని భార్య అయిన కదరి బాగ్య అను ఆమెను అనుమానంతో తేది: 2.12.2020 రోజున బాగా కొట్టగా అట్టి దెబ్బల వలన భాగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేది 12.12.2020 రోజున ఆసుపత్రిలో మరంచినది.ఈ సంఘటనపై అప్పటి ఎల్లారెడ్డిపేట సిఐ భాన్సీలల్ కేసు నమోదు చేసి రాజశేఖర్ ను రిమాండ్ కు తరలించి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు మానిటరింగ్ ఎస్ ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నింధితుడైన కదరి రాజశేఖర్ భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10,000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి గౌరవ శ్రీమతి ప్రేమలత సోమవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ పి.శ్రీనివాస్,సి ఏం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.






## ఎల్లారెడ్డిపేట పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా గోపాల చారి

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు శ్రీ గాద రమేష్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా ఎర్రవెల్లి గోపాలచారని ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు శ్రీగాద రమేష్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలు పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో నిర్వహించారు. ఎర్రవెల్లి గోపాల చారి, పాలోజు సతీష్, ఎర్రవెల్లి కృష్ణ చారి, శ్రీరామోజు సత్యనారాయణ లు అధ్యక్ష పదవికి నిలబడగా అత్యంత మెజారిటీతో ఎర్రవెల్లి గోపాల చారి అధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. అనంతరం చెన్నోజు పురుషోత్తం ఉపాధ్యక్షులు చేస్తూ నిర్ణయించారు. క్యాషియర్ గా ఎర్రోజు దేవేందర్, సెక్రటరీగా శ్రీగాద సంతోష్ గౌరవ సలహాదారులుగా మర్రిపల్లి వేణు, శ్రీరామోజు శేఖర్, దుంపెన రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జీవితకాలం గౌరవ అధ్యక్షులుగా శ్రీగాద కేశవులు ని నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పట్టణంలోని స్వర్ణకార భవనం తో పాటు సంఘ సభ్యుల అభివృద్ధికై పాటుపడతామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు ఒకే మాటపై నిలబడి ఒకరికి ఒకరు సహాయపడేటట్టుగా సంఘంలో మెదులుకోవాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు ప్రవీణ్,సత్యనారాయణ, ఎర్రోజు బాలా చారి, శ్రీ గాధ రాము, శ్రీగదా అశోక్, శ్రీరామోజు శ్రీనివాస్, శ్రీ గాద శ్రీనివాస్, ఎర్రవెల్లి కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు. సంఘానికి విచ్చేసినటువంటి ఫ్యాక్స్ చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి నూతన కమిటీ సభ్యులకు అభినందించి ఆనందం వ్యక్తం చేశారు.

# సర్వే పేరుతో ఆశపెట్టి.. నిబంధనల పేరుతో నీళ్లుచల్లొద్దు.

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**రామవరం వాసులు అర్హులు కానప్పుడు సర్వే ఎందుకు ?**

**ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరుతో మభ్యపెడుతున్న ప్రభుత్వం**

**ప్రభుత్వ నిబంధనలతో 3వేల మందికి పైగా పేదల ఆశలపై నీళ్లు.**

**రామవరం వాసులకు స్పష్టమైన హామీ ఇచ్చాకే సర్వే చేయాలి**

**కొత్తవి ఇచ్చేది లేదు... ఉన్నవి అమలు చేసేది లేదన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**నిబంధనల సవరించి ప్రభుత్వం రామవరం ప్రజల సమస్య పరిష్కరించాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 16**

సర్వే పేరుతో ఆశపెట్టి నిబంధనల పేరుతో నిరుపేదల సొంతింటి ఆశలపై నీళ్లుచల్లొద్దని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరుతో ప్రభుత్వం పేద




ప్రజలను మభ్యపెడుతోందని, 1/70లో ఉన్న రామవరం ప్రాంత వాసులు అర్హులు కానప్పుడు సర్వే ఎందుకు ? చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న 3వేల మందికి పైగా పేదల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతోందని, రామవరం వాసులకు స్పష్టమైన హామీ ఇచ్చాకే సర్వే చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశారని, కానీ ప్రస్తుతం కొత్తవి ఇచ్చేది లేదు.ఉన్నవి అమలు చేసేది లేదన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు కొనసాగుతోందని, నిబంధనల విషయంలో ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ప్రాంత వాసుల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వర్తించిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లకు కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి 14,377 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, రామవరం పరిధిలో ఉన్న ఏడు వార్డులో దాదాపు 3,200 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. రామవరం ప్రాంత వాసులకు కేవలం కరెంటు బిల్లు, మున్సిపాలిటీ పన్ను చెల్లించే రశీదులు తప్ప ఎలాంటి హక్కు పత్రాలు లేవని, ప్రభుత్వం మాత్రం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో డీ ఫాం పట్టా, సాదా సేల్, రిజిస్ట్రర్డ్ సేల్ డీడ్, జీవో నెం.58, పొజిషన్ సర్టిఫికెట్, ప్రాపర్టీ ట్యాక్స్ రిసిప్ట్ వంటివి అధికారులు అడుగుతున్నారని, రామవరం వాసులకు ఇవేవీ లేవని, అనవరసంగా ఈ ప్రాంతంలో సర్వే చేసి నిరుపేదల ఆశలపై నీళ్లు చల్లినట్టేనని తెలిపారు. గతంలో రామవరంలో దాదాపు 1800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, అప్పుడన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లేని నిబంధనలు ఇప్పుడన్న ప్రభుత్వానికి ఎందుకు అడ్డొస్తున్నాయని ప్రశ్నించారు. సర్వే పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప ఫలితం లేదని, ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని గంపెడాశలతో ఉన్నారని, ప్రభుత్వం మాత్రం నిబంధనలతో వారిని మానసికంగా వేధింపులకు మనోవేదనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని, దీంతో పాటు 75 గజాల స్థలం పొందిన కొత్తగూడెం వాసులకు ఆ స్థలంలో ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. రామవరం వాసుల చిరకాల కోరికైన ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా రామవరం ప్రాంత వాసుల సమస్యపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చాకే అధికారులు సర్వే చేపట్టాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యేలా చూడాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.



## కరాటే'లో ప్రతిభ కనబరించిన వారికి ప్రసంశ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 16**

ప్రముఖ అంతర్జాతీయ కరాటే అసోసియేషన్ (జపాన్) వారి గుర్తింపు పొందిన సంస్థ వారిచే, కరాటే నైపుణ్యులు, సినీ ప్రముఖులు సుమన్ ఆర్గనైజింగ్ సభ్యుల ద్వారా భద్రాచల ఐటిడిఏ గిరిజన భవన్ నందు కరాటే టోర్నీ నిర్వాహకులు జల్లెల శ్రీనివాసరావు మరియు బ్లాక్ బెల్ట్ ముత్తా సమన్వయం తో జరిగిన కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి "గ్రాండ్ బెల్ట్స్ (రెడ్ బెల్ట్, బ్లాక్ బెల్ట్) మరియు సంబధిత ప్రసంశ పత్రాలను" అందజేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థుల దశ నుండే శారీరిక నైపుణ్యానికే కాకుండా సామాజిక రక్షణకు సైతం దోహదపడేలా ఎంతో మందిని కరాటే వీరులుగా తీర్చిదిద్దుతున్న కరాటే నైపుణ్యుడు, బ్లాక్ బెల్ట్ నిర్వాహకుడు ముత్తా సేవలను అభినందిస్తూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజర్లు, ప్రతినిధులు, కరాటే శిక్షకులు, విద్యార్థులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ఆత్మీయ మిత్రుల అపూర్వ సమ్మేళనం..

**20 ఏళ్ళ తర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**పేద విద్యార్థులను ఆదుకుందామని తీర్మానం**

**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 16(ప్రజాతీర్పు)**

ఆందోలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - ఆందోలు 2004బి05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఒకరిని ఒకరు కలుసుకుని అలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత ఇరవై ఏళ్లలో మృతి చెందిన నలుగురు పూర్వ విద్యార్థులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటూ మౌనం పాటించి వారికి నివాళులార్పించారు.. ఈ కార్యక్రమనికి సభ అధ్యతన పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు కలిసి ఎవరికి ఏ ఆపద వచ్చిన వారికి ఎల్లప్పుడు ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిరుపేద కుటంబంలో జన్మించి చదువుకోలేని స్థోమత ఉన్న విద్యార్థులను కూడా తాము చేరదీసి వారికి విద్యాభ్యాసం చేయించడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో సాయిబాబా,పడిగల శివ , శేఖర్, అనిల్, గంగారాం, నాగరాజు, నరేందర్, సత్యనారాయణ, విజేందర్, శంకర్ గౌడ్, ఇమామ్ అలీ, సాయి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోషక లేమికి సంకేతాలు

మన శరీరం పోషకాలను సరిగ్గా విలీనం చేసుకోకుంటే ఏం జరుగుతుందనేది మనకు అంతగా తెలియని విషయం. ఆహారంలోని పోషకాలను చిన్నపేగులు శోషింపజేసుకుని, రక్త ప్రవాహానికి జతచేస్తాయి. చిన్నపేగులు కొన్ని పోషకాలను, ద్రవాలను సరిగ్గా శోషించుకోకపోతే మనల్ని మాల్‌అబ్జార్ప్షన్ సిండ్రోమ్ బాధిస్తుంది. మనం తినే ఆహారంలో ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వుల లాంటి స్థూల పోషకాలతోపాటు, విటమిన్లు, మినరల్స్ లాంటి సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. ఇన్ఫెక్షన్ వల్ల పేగులు దెబ్బతినడం, వాపులు, సర్జరీ, యాంటిబయాటిక్స్ దీర్ఘకాలంపాటు వాడటం, ఉదర సంబంధ వ్యాధి, పిత్తాశయ వ్యాధి, పరాన్నజీవి వ్యాధులు లాంటివి ఈ మాల్‌అబ్జార్ప్షన్ సిండ్రోమ్‌కు దారితీస్తాయి. ఈ వ్యాధికి సంబంధించిన కొన్ని సంకేతాలు.. ఐరన్ లోపం వల్ల గుండె దడ పెరుగుతుంది. గుండె లయలో తేడా రావడం, పరుగు పెడుతున్నట్లుగా అనిపించడం, పొడుస్తున్నట్లుగా ఉండటం లాంటివి గుండెదడ లక్షణాలు. ఐరన్ సమృద్ధిగా లేని ఆహారం తీసుకోవడం వల్ల గుండెలయ అసాధారణంగా మారుతుంది. గుండెదడకు బాటలువేస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోయినా కూడా శరీరం పోషకాలను తగినంతగా విలీనం చేసుకోలేదు. దాంతో పోషక లేమి ఏర్పడుతుంది. మన శరీర సామర్థ్యం తగ్గిపోతుంది. సరిగ్గా పనిచేసుకోలేం. పదిమందిలో ఉన్నప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయి. మనం తినే ఆహారాన్ని జీర్ణవ్యవస్థ శోషింప జేసుకోవడం లేదంటే అది జీర్ణవ్యవస్థ అపరిశుభ్రతకు సంకేతం. పోషక లేమికి పెళుసుబారిన గోళ్లు కూడా ఒక సంకేతమే. ప్రొటీన్లు తగినంతగా లభించనప్పుడు శరీరం గోళ్ల పోషణకు అవసరమైనంత ప్రొటీన్లను పంపించడం మానేస్తుంది. తేలికపాటి మాంసాహారం, చిక్కుళ్లు, కినోవా, చేపల లాంటి ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చును. వెంట్రుకలు పెళుసుబారడం, రాలిపోవడానికీ పోషకాహార లేమి కారణమవుతుంది. శరీరం పోషకాలను సరిగ్గా తీసుకోలేదనడానికి ఇదీ ఓ సంకేతమే. వెంట్రుకలు రాలిపోవడం ఒక సమస్యగా మారిందంటే పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారానికి మారిపోవాలని అర్థం. తిమ్మిర్లు పట్టడం, ఒళ్లు జలదరింపు లాంటివి పోషకలోపం వల్లే తలెత్తుతాయి. ముఖ్యంగా విటమిన్ బి12 లోపం వల్ల ఇలా జరుగుతుంటుంది. కాలేయం లాంటి ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం, విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు.

## మాయమాటలు చెప్పి బంగారం వెండి దోచుకున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల గంభీరావుపేట డిసెంబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఓ వ్యక్తి, వృద్ధునికి మాయమాటలు చెప్పి వెండి, బంగారం దోచుకోగా నిలుతుడిని 24 గంటల్లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వారి కథనం ప్రకారం బీబీపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం వీరయ్య అనే వృద్ధుడు నాలుగు రోజుల క్రితం తన కూతురు ఇంటికి వెళ్లి ఆదివారం నాడు మాచారెడ్డి బస్టాండ్ లో ఇంటికి వచ్చేందుకు బస్టాండ్ లో వేచి ఉన్నాడు. మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన దండుగులఏ ఆలకుంట సాయిలు తన భార్యకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని బీరయ్యను ఆటోలో పెద్దమ్మ అడవిలోకి తీసుకెళ్లాడు. పలు చెట్లకు సంబంధించిన వేర్లు కావాలని కావున నీ ఒంటిపైన వెండి బంగారం ఉండకూడదని మాయమాటలు చెప్పి తీసుకున్నాడు.దీంతో లబోదిబో అన్న బీరయ్య వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ కి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఎస్సై తన సిబ్బందితో 24 గంటల్లో సాయిలు అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న వెండి బంగారం స్వాధీనం చేసుకొని నినుతుని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపాడు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ఎవరైనా అనుమానత వ్యక్తులు మీ ఇంటి ముందుకు వచ్చిన ఏవైనా మాయ మాటలు చెప్పి మీ నుంచి ఏమైనా ఆశించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు.





## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి మా స్థలాలు ఇచ్చాము

**ప్రత్యామ్నాయంగా ఇల్లు కేటాయిస్తామని కేటాయించలేదు**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి**

**నిర్వాసితులతో కలిసి ఎమ్మార్వో కు సిపిఎం వినతి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 16**

భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ వెనుక రాజీవ్ నగర్ కాలనీలోని మనుబోతుల చెరువు నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న 14 కుటుంబాలకు చెందిన ఇండ్లను తొలగించి నిర్మాణం చేపట్టారని, తొలగించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ఆనాడు బాధ్యతల్లో ఉన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్ డి ఓ శివన్నారాయణ రెడ్డి, ఎంఆర్ఓ రామకృష్ణ ఐ.టి. డి.ఏ.ఏ ఈ గోపాల్ లు ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య గారి సమక్షంలో చర్చించి ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాక మొదటగా మీకే ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రభుత్వ అధికారులు ఇండ్లు మొత్తం తొలగించి ఆ స్థానంలో డబుల్ బెడ్ రూమ్ఇండ్లు నిర్మించారని, కానీ నిర్వాసితులను ఇండ్లు కేటాయించలేదని నిర్వాసితులు సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు గత తొమ్మిది సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధమంగా వారికే ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని విస్మరించడం సరైంది కాదని అన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు నిర్వాసితులు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని అయినా వారికి ఇండ్లు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవ వాస్తవాలను విచారించి బాధితులుగా ఉన్న నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి నిర్వాసితులు బంటు రామకృష్ణ, వెట్టి చిలకమ్మా, కళావతి, సావిత్రి, హిమాంబి, గంగమ్మ, నాగమణి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా బల్కం మల్లేష్ యాదవ్

**ఎండపల్లి, డిసెంబర్ 16( ప్రజా తీర్పు ప్రతినిధి )**

యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా , జగిత్యాల నియోజకవర్గం ( బీఎస్పీ )ఇంచార్జి గా బాధ్యతలు నిర్వహిస్తున్న బల్కం మల్లేష్ యాదవ్ ను జగిత్యాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షునిగా నియామకమైన బల్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ బహుజన కులాల వెనుకబాటు తనానికి,అగ్రవర్ణాలకు గులాంగిరి చేసేవ్యవస్థను మార్చకుండా" కులం పునాదులపై జాతిని గాని, నీతిని గాని నిర్మించలేము" అని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని, ఎస్సీ, ఎస్టి, బీసీ,మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా, వారికి రాజ్యాధికారం కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.





## అయ్యప్ప స్వామి భక్తులకు బియ్యం అందజేత

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

చందానగర్ పరిధిలో పిజెఆర్ ఎంక్లేవ్ లో వెలసియున్న పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి సోమవారం 1800 కేజీల బియ్యాన్నిశ్రీ మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీ మిరియాల ప్రీతం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ శ్రీ ప్రసాద్ గురు స్వామి సేవలను కొనియాడుతూ ముఖ్యంగా ఆలయ నిర్మాణంలో, స్వామి భక్తులకు దేవాలయంలో సకల సౌకర్యాలు కల్పిస్తూ మరి ముఖ్యంగా ప్రస్తుత కాలంలో హిందువులపై మరియు హిందూ దేవాలయాలపై జరుగుతున్నటువంటి దమనకాండను వివిధ మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా ద్వారా ధర్నాల ద్వారా హిందూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి శ్రీ ప్రసాద్ గురు స్వామి చేస్తున్నటువంటి సేవలను కొనియాడడం జరిగింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 16)**



నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక నాగార్జున నగర్కు చెందిన శృంగారె దత్త(65 )తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున మృతి చెందాడు. ఎస్సై సంజీవ్ కథనం ప్రకారం ఉదయం ఇంటి నుంచి బస్టాండ్ కు వెళుతుండగ గ్రామ పంచాయతీ వద్ద భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని ముందుగా భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## 16 వార్డ్ వికర్ సెక్షన్ కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం నియోజకవర్గం**
**(ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)..**

జల్‌పల్లి మున్సిపాలిటీ కమీషనర్ వెంకట్రారం దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది నవీన్ గౌడ్ గారు మరియు జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆదిల్లా మహేష్ గారు ఈ సమస్యపై వెంటనే స్పందించి కమీషనర్ గారు సండే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపాలిటీ సూపర్వైజర్ బుడుమల కుమార్ గాల్ఫర్ మిషిన్ సహకారంతో డ్రైనేజీ మనస్యని పూర్తిగా పరిష్కరించారు.

## కుల బహిష్కరణ కేసులో 8 పై కేసు నమోదు

### చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కేసులు తప్పవు ఎస్సై రమాకాంత్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 16**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ వ్యక్తిని కుల బహిష్కరించిన సంఘటనలో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.వారి కథనం ప్రకారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో అల్లం శ్రీకాంత్, తండ్రి దేవయ్యల మధ్య కొన్ని రోజులుగా కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. దీంతో తండ్రి దేవయ్య సంఘ అధ్యక్షులు బాద రమేష్ కు ఫిర్యాదు అయ్యాడు. దీంతో అధ్యక్షుడు బాద రమేష్ దేవయ్య కుమారుడు అల్లం శ్రీకాంత్ ను సంఘానికి పిలిపించుకొని అందరి సమక్షంలో బండారి బాల్ రెడ్డి సంఘ సమక్షంలో అల్లం శ్రీకాంత్ కుల బహిష్కరిస్తూ తీర్మానం ఇచ్చాడు. దీనిపై బాధితుడు అల్లం శ్రీకాంత్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ కు ఫిర్యాదు చేయగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కు అప్పగించారు. విచారణ చేపట్టిన ఎస్ఐ అధ్యక్షుడు బాద రమేష్,( వార్డ్ మెంబర్) బండారి బాల్ రెడ్డి తోపాటు ఆరుగురుపై కుల బహిష్కరణ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సరే కులంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి తప్ప కుల బహిష్కరణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పమని హెచ్చరించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి( నిర్మల్ డిసెంబర్ 16)**



క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సీఎం కప్ -2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం క్రీడలు యువతకు క్రీడా ప్రాముఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించడం జరిగిందని నేటి నుండి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబెడతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పథకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్ లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కొరకు నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుండి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కమార్ అహ్మద్, ఎఫ్.ఎ. సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో హాస్టల్స్ నందు పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం వేతనాలు వెంటనే విడుదల చేయాలి...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 16**

ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి గిరిజన ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్ లలో ఏం ఏఎన్ఎం గా పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు 10 నెలలు అవుతున్న వేతనాలు చెల్లించట్లేదు అంటూ పీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిచారు. తదుపరి అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగినది, అనంతరం జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గత పది నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన ఏఎన్ఎంలు , అధికారులు 24 గంటలు పని చేయించుకుంటూ , చేయించుకునే దాంట్లో ఒత్తిడి చేసి పని చేయించుకుంటూ సకాలంలో వేతనాలు ఇచ్చే దానిలో మాత్రం వారిని ఏమాత్రం పట్టించుకోక పోవటాన్ని నిరసిస్తూ ఈరోజు స్థానిక ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఐటీడీఏ అధికారి డేవిడ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం ఐటిడిఏ అధికారులు స్పందించి వారి వేతనాలు విడుదల కోసం కృషి చేయాలని ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేసినారు వారిని అవుట్సోర్సింగ్ విధానం నుండి కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి ఏజెన్సీ లేకుండా ప్రభుత్వమే డైరెక్టుగా వారి అకౌంట్లో వేతనాలు వేయాలని అలాగే వారందరినీ రెగ్యులర్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని వారికి రావలసిన ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసినారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు మీనమేషాలు లెక్కవేయకుండా వారి వేతనాల సమస్య మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమ%శీ% బి పద్మ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంఘ బాధ్యులు వి, కౌసల్య, ఏ ,సరిత, లక్ష్మి, వై సుధారాణి, జి కుమారి, బి శ్రావణి , స్వరూప ,టి శ్రావణి ,ఏ నాగమణి పాల్గొన్నారు

## గంభీరావుపేటలో అంతరాష్ట్ర దొంగ అరెస్టు

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ గంభీరావుపేట డిసెంబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ఓ అంతరాష్ట్ర దొంగను ఎస్ఐ శ్రీకాంత్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి కథనం ప్రకారం లింగన్నపేట గ్రామ శివారులోని చెప్యాల నరసింహులు, బీరప్ప గారి హరీష్ అనే ఇద్దరు వ్యక్తులు సెప్టెంబర్ 8వ తారీఖు నాడు రేణుక వైన్స్ షెటర్ తాళాలు పగలగొట్టి పదివేల నగదు ఒక సెల్ ఫోను నాలుగు యాంటీ డ్యూటీ ఫుల్ బాటలను దొంగలించారు. వైన్స్ యజమాని ఫిర్యాదు మేరకు ముందుగా నర్సింహులు రిమాండ్ కు తరలించగా అప్పటినుంచి పరారీలో ఉన్న హరీష్ అంతరాష్ట్ర దొంగను ఆదివారం రాత్రి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సోమవారం తెలిపారు.




# టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

### జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి,,.

**సిద్ధిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని మాడ్యూలాస్ హై స్కూల్, గవర్నమెంట్ మల్టిపర్పస్ హై స్కూల్, నారాయణ హై స్కూల్ , శ్రీవాణి స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరిక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి పరీక్ష సమయానికి ప్రారంభం కావడానికి ఏమైనా సమస్యలు తలెత్తాయా, ఎన్ని గంటలకు పరీక్ష పేపర్లు పరీక్ష కేంద్రాలకు వచ్చాయి, ఎంతమంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా అని పరీక్షల చీఫ్ సూపర్డెంట్లు మరియు రూట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిన్న గ్రూప్ 2 పేపర్ మరియు పేపర్ 2, ఈరోజు ఉదయం గ్రూప్ 2 పేపర్ 3 మరియు మధ్యాహ్నం పేపర్ 4 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13717 మంది అభ్యర్థులను కేటాయించగా 3వ పేపర్లో 50.07 శాతంతో 6869 మంది, 4 వ పేపర్లో 50.29 శాతంతో 6899 మంది హాజరైనట్టు తెలిపారు.



# ప్రముఖ సంఘ సేవకులు కేజేఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవ రత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని తాను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజా చైతన్య కార్యక్రమాలను తలపెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంతా ప్రతితపిస్తున్న సామాజిక ఉద్యమ సారథి కె.జె.ఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి వివిధ రంగాలలో అనేక ప్రముఖ సేవను అందిస్తున్నందున సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా అవార్డును ప్రధానోత్సవం చేయడం జరిగింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి తన ఎజెండాగా ప్రజల శ్రేయస్సు తన కర్తవ్యం గా ప్రజల కొరకు అభాగ్యులకు ఆపన్న ఆస్తంగా అన్నా ఆపద అంటే నేనున్నాను మీకు అండగా అంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న టువంటి కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీసంస్థ ఆనంద్ కృష్ణారెడ్డికి భారతదేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఘనంగా సన్మానించి అవార్డు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని నేను అందుకున్నందుకు గర్వపడుతున్నాను అన్నాడు, ఈ సంతోషంతో పాటు నాలో ఇంకా ప్రజలకు మరింత సేవ చేయాలి అనేటువంటి సంకల్పం



పెరిగిందని వారు తెలిపారు. నా వెన్న అంటూ ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తలపెడుతున్న సామాజిక కార్యక్రమాలు నిరుపేద పేద ప్రజల కు ఆర్థిక సహాయాన్ని అందిస్తు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాకు నా సతీమణి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తూ నేను సాధించిన విజయాలకు పూర్తి సంపూర్ణ సహకారాన్ని అందించిన నా సతీమణికి కొత్వాల్ లక్ష్మి ఆనంద్ కృష్ణారెడ్డి నా కుటుంబ సభ్యులకు సేవారత్న జాతీయ అవార్డును అంకితం చేస్తున్న అన్నారు,నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ భారత దేశ రాజధాని ఢిల్లీలో నాకు జాతీయ సేవా రత్న అవార్డు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ సంస్థ ప్రతినిధులు డా.ఏర్పుల శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా నేను తడి పెడుతున్న సామాజిక ఆర్థికపరమైనటువంటి కార్యక్రమాలను పత్రికలలో టీవీ ఛానల్ లో యూట్యూబ్ ఛానల్ లలో ప్రచురణ చేసి నా సేవలను సమాజానికి ప్రచారం చేస్తున్న నా విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పాత్రికేయులకు వివిధ ఛానల్ లో ప్రజలకు పేరుపేరునా అభివందనం తెలియజేస్తున్నాను అన్నారు.

## సిరియాపై ట్రంప్‌తో నెతన్యాహు చర్చలు

జెరూసలేం, గాజా : సిరియాలోని పరిణామాలపై, గాజాలో హమాస్ చెరలోని బందీల విడుదలపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌తో ఆదివారం చర్చించారు. శనివారం రాత్రి కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు నెతన్యాహు తెలిపారు. సిరియాతో ఘర్షణ పడాలని తాము అనుకోవడం లేదని నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరియా నుండి ఎదురయ్యే ముప్పును భగం చేయడానికే తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకున్నారు. మరోపక్క సిరియాలోని రెబెల్ గ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపుతో దౌత్య సంబంధాలు నెలకొల్పినట్లు బ్రిటన్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. హెచ్‌టిఎస్‌తో సంబంధాలు పెట్టుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి కూడా శనివారం ప్రకటించారు. అలాగే సిరియన్లకు 63 మిలియన్ల డాలర్ల (50మిలియన్ల పౌండ్లు) సాయాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. దశాబ్ద కాలంగా సిరియాలో సాగిన అంతర్యుద్ధానికి ప్రజలు తీవ్రంగా బలయ్యారు. దేశ మౌలిక సదుపాయాల వ్యవస్థ కకావికలమైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు నిర్వాసితులయ్యారు. చాలామంది దేశం విడిచి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరియన్లకు ఎంతగానో అవసరమైన మానవతా సాయం కింద ఈ మొత్తాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. ప్రజల ఆహారం, వసతి, అత్యవసర ఆరోగ్య సంరక్షణతో సహా 10లక్షల మందికి పైగా ప్రజలకు తక్షణ సాయంగా 30మిలియన్ల పౌండ్లు అందుతుందని తెలిపింది. మరో 10మిలియన్ల పౌండ్లు పొరుగుదేశాల్లోని సిరియన్లకు సాయంగా లెబనాన్‌లోని ప్రపంచ ఆహార కార్యక్రమానికి అందచేయనున్నారు. మరో 10మిలియన్ల పౌండ్లు జోర్డాన్‌కు అందనుంది. గోలన్ హైట్స్ సరిహద్దులను విస్తరించాలని ఇజ్రాయిల్ భావిస్తోందని టర్కీ విమర్శించింది. ఇందుకోసం ఆదివారం ఒక ప్రణాళికను ఆమోదించారని, దాని ప్రకారం గోలన్ హైట్స్ నగరాల్లోని జనాభాను రెట్టింపు చేయాలని భావిస్తున్నారని పేర్కొంది. అదే గనుక జరిగితే బషర్ ప్రభుత్వ కూల్చివేత తర్వాత సిరియాలో సుస్థిరత నెలకొనడానికి తీసుకునే చర్యలకు ఎదురు దెబ్బ తగులుతుందని విమర్శించింది.

**గత 24 గంటల్లో 69 మంది మృతి**

గాజాపై ఇజ్రాయిల్ సైన్యం ఏడాదికిపైగా దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికి 45వేల మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా గత 24గంటల్లో 69 మంది మృతి చెందారని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. గాజా స్ట్రిప్‌లో పాఠశాలల్లో తల దాచుకుంటున్న పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ సైన్యం నాలుగుసార్లు దాడులకు పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం పాల్పడుతున్న ఈ క్రూరమైన దాడుల్ని ఇరాన్ విదేశీ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. దాడుల్ని ఆపాలంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నా వాటిని బేఖాతరు చేస్తూ ముందుకు సాగడం, పైగా గాజాలో మారణహోమానికి అమెరికా మద్దతు ఇవ్వడం సిగ్గులేని చర్య అని ఇరాన్ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి విమర్శించారు.



## భవిష్యత్ రాజకీయాలు యువతతోనే

### తుక్కుగూడ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సంబురాలు

### మహేశ్వరం ఎస్సీ సెల్ నాయకులతో కిచ్చెన్న భేటీ.

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

దళితులకు అసైన్డ్, సీలింగ్ భూములు ఇచ్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా క్యారగారి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కేఎల్ఆర్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి సన్మానించారు.భవిష్యత్ రాజకీయాల్లో యువరక్తం నింపేందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు, సీఎం రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని కిచ్చెన్న తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలకు లక్ష్మారెడ్డి సూచించారు.అన్ని వర్గాలతోపాటు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రాజకీయ అవకాశాలు, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక సమానత్వం, రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్సే అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు కేఎల్ఆర్.పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతగా భావించి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేస్తామని నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యారగారి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభన్ యాదవ్, కొంతం సందీప్, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరు రాజు సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 'మెజారిటీ' వ్యాఖ్యపై చర్య

### వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వండి

న్యూఢిల్లీ : వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ అలహాబాద్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్‌కు సుప్రీంకోర్టు కొలీజియం సమన్లు జారీ చేసింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఓ కార్యక్రమంలో శేఖర్ కుమార్ యాదవ్ ప్రసంగిస్తూ 'మెజారిటీ అభీష్టం' మేరకే దేశం పని చేస్తుందని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కొలీజియం ఆయనకు సమన్లు జారీ చేస్తూ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం మంగళవారం సమావేశమై ఈ అంశంపై చర్చిస్తుందని తెలిసింది.ఈ నెల 8న ప్రయాగరాజ్‌లో విహెచ్‌పి కార్యక్రమంలో జస్టిస్ యాదవ్ ప్రసంగిస్తూ ఉమ్మడి పౌరస్మృతిని సమర్ధించారు. 'ఇది చట్టం. ఈ చట్టం మెజారిటీకి అనుగుణంగా పనిచేస్తుంది. కుటుంబం లేదా సమాజం కోణంలో దీనిని చూడండి. మెజారిటీ ప్రజల సంక్షేమానికి, సంతోషానికి ఏది ప్రయోజనకరమో దానినే అంగీకరించడం జరుగుతుంది' అని ఆయన చెప్పారు. జస్టిస్ యాదవ్ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగాయి. న్యాయమూర్తి వ్యాఖ్యలు విభజనకు దారితీస్తాయని, అవి రాజ్యాంగ విరుద్ధమైనవని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. యాదవ్ వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలకు సుప్రీంకోర్టు స్పందిస్తూ అలహాబాద్ హైకోర్ట్ నుండి నివేదికను కోరింది. 'జస్టిస్ యాదవ్ ప్రసంగానికి సంబంధించి పత్రికలలో వచ్చిన వార్తలను సుప్రీంకోర్టు గమనంలోకి తీసుకుంది. దీనిపై హైకోర్టు నుండి వివరాలు కోరాము. ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాము' అని సుప్రీంకోర్టు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. జస్టిస్ యాదవ్ వ్యాఖ్యలు రాజకీయ, న్యాయ వర్గాలలో కలకలం రేపాయి. అవి న్యాయ వ్యవస్థ నిష్పాక్షికతను ఉల్లంఘిస్తున్నాయని విమర్శకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయమూర్తిగా చేసిన ప్రమాణాన్ని యాదవ్ వ్యాఖ్యలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటూ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సిపిఐ (ఎం) నేత బృందాకరత్ ప్రధాన న్యాయమూర్తి ఖన్నాకు లేఖ రాశారు. జడ్జి వ్యాఖ్యలను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడా ఓ తీర్మానాన్ని ఆమోదించింది. జస్టిస్ యాదవ్ అభిశంసన కోసం రాజ్యసభలో 55 మంది ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే.



## రైతుల ట్రాక్టర్ మార్చ్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ సరిహద్దులో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బోర్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు శంభూ సరిహద్దులో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్ధతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.హర్యానాలో నిరసనలు తెలుపుతున్న రైతు సంఘాల ఆధ్వర్యాన రైతులు సోమవారం అంబాలాలో ట్రాక్టర్ మార్చ్ నిర్వహించారు. ఖనౌరి, శంభు సరిహద్దులు వద్ద రైతులు క్రమశిక్షణ, పట్టుదలతో ఆందోళన చేస్తున్నారు. తమపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. రైతులు తమ ట్రాక్టర్లపై జాతీయ త్రివర్ణ పతాకాలను, తమ సంఘాల జెండాలతో కట్టి ముందుకు సాగారు. అంబాలా రోడ్లకు ఒకవైపున ప్రజలు రాకపోకలు సాగించడంతో రెండు మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉంది.

**పంజాబ్‌కు మద్దతుగా హర్యానాలో రైతులు ట్రాక్టర్ మార్చ్**

ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి శంభు, ఖానౌరీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న పంజాబ్ రైతులకు సంఘీభావం తెలుపుతూ కైతాల్, హిసార్, పానిపట్ సహా పలు జిల్లాల్లో రైతులు ట్రాక్టర్ మార్చ్‌లు చేపట్టారు. వివిధ గ్రామాల రైతులు కలయత్ పట్టణంలోని కిసాన్ చౌక్ వద్దకు చేరుకున్నారు. సోమవారం ఉదయం కైతాల్‌లో ఎస్‌డిఎం కార్యాలయం వరకు మార్చ్ నిర్వహించారు. మార్చ్ అనంతరం, గత 11 నెలలుగా రెండు సరిహద్దుల్లో కొనసాగుతున్న నిరసనపై ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అంబాలాలో రైతులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఎంఎస్‌పికి చట్టపరమైన హామీతో సహా 13 డిమాండ్లను లేవనెత్తుతూ దల్లేవాల్ స్వయంగా ప్రధానికి బహిరంగ లేఖ రాశారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ధ్వజమెత్తారు.

**విషమించిన దల్లేవాల్ ఆరోగ్యం**

డిమాండ్ల సాధన కోసం 21 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం మరింతగా క్షీణించింది. తక్షణమే ఆసుపత్రిలో చేరాలని వైద్యులు సూచించారు. దల్లేవాల్ మాత్రం వైద్య చికిత్సకు నిరాకరిస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), రైతు రుణాల మాఫీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ వంటి 13 డిమాండ్లతో పంజాబ్-హర్యానా సరిహద్దు ఖనౌరీ వద్ద క్యాన్సర్‌తో బాధపడుతున్న 70 ఏళ్ల దల్లేవాల్ నవంబర్ 26 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం నాటికీ ఈ దీక్ష 21వ రోజుకు చేరుకుంది. దల్లేవాల్‌ను పరీక్షించిన డాక్టర్ అవతార్ సింగ్ మాట్లాడుతూ 'ప్రస్తుత పరీక్షల ప్రకారం దల్లేవాల్ క్రియేటినిన్ స్థాయి పెరుగుతోంది. గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్ (జిఎఫ్ఆర్) దిగజారింది. ఒక పక్క కీటోన్లు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితి చాలా తీవ్రమైనది' అని చెప్పారు. దల్లేవాల్ ఎటువంటి ఆహారం తీసుకోవడం లేదని, కేవలం నీళ్లు మాత్రమే తాగుతున్నారని డాక్టర్ తెలిపారు. దల్లేవాల్ చాలా బలహీనంగా ఉన్నారని, తనంతట తానుగా నిలబడలేకపోతున్నారని, బిపి కూడా చాలా తక్కువగా ఉందని చెప్పారు. దల్లేవాల్ వైద్య చికిత్సకు నిరాకరిస్తున్నారని రైతు నాయకులు అభిమన్యు కోహార్ తెలిపారు. ప్రభుత్వాల తప్పుడు విధానాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏడు లక్షల మంది రైతుల జీవితాల కంటే తన ప్రాణం ముఖ్యం కాదని దల్లేవాల్ చెప్పారని అన్నారు. రైతుల డిమాండ్లను ఆమోదిస్తేనే నిరాహార దీక్ష విరమిస్తారని, లేకపోతే ప్రాణత్యాగానికైనా దల్లేవాల్ మానసికంగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## డ్రగ్స్‌తో అంధకారంలో యువత భవితవ్యం

### సుప్రీం కోర్టు ఆందోళన

న్యూఢిల్లీ : మాదకద్రవ్యాల వినియోగం వల్ల తీవ్రమైన సామాజిక ఆర్థిక, మానసిక దుష్ప్రభావాలు కలుగుతాయని, దీనివల్ల యువత భవితవ్యం మసకబారుతుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. దేశంలోని యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సవాళ్లను ఎదుర్కొనలేక, ఒత్తిళ్లను తట్టుకోలేక కూల్‌గా వుండేందుకు దీన్ని వాడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. సముద్ర మార్గాల ద్వారా పాకిస్తాన్ నుండి భారత్‌లోకి హెరాయిన్ అక్రమ రవాణా చేస్తున్న డ్రగ్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్‌తో ప్రమేయముందంటూ నిందితుడు అంకుశ విపన్ కపూర్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) విచారణను సమర్థిస్తూ జస్టిస్ నాగరత్న, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వం ఇలా అన్ని వర్గాల నుండి కూడా సమిష్టి కృషి వుండాలని, అప్పుడే ఈ సామాజిక రుగ్మతను రూపుమాపగలమని కోర్టు పేర్కొంది. మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా)కు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో అన్ని రకాలుగా ఒత్తిడి పెరిగిపోవడం, సాంస్కృతిక ప్రభావాలు వంటివన్నీ ఈ ప్రమాదకరమైన జీవన శైలికి కారణాలవుతున్నాయని పేర్కొంది. సవాళ్లను ఎదుర్కొనడానికి భయపడి ఇలా మాదకద్రవ్యాలను ఆశ్రయించి తప్పించుకుని తిరిగే విధానానికి యువత బానిసలవడం విచారకరమని పేర్కొంది.





## గబ్బా టెస్ట్‌లో బుమ్రా డబుల్ ఫీట్.. ఆస్ట్రేలియా టూర్‌లో 50 టెస్ట్ వికెట్లు..!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో మూడోరోజు భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా డబుల్ ఫీట్ సాధించాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 76 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో టీమిండియా సక్సెఫుల్ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. మూడో టెస్ట్‌లో రెండోరోజు ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ జోడీ నాలుగో వికెట్‌కు భారీ భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ భాగస్వామ్యానికి బుమ్రా బ్రేక్ వేస్తూ.. ఇద్దరిని పెవిలియన్‌కు పంపాడు. కొత్త బంతితో తొలి సెషన్‌లో ఆస్ట్రేలియాను ఇబ్బందులకు గురి చేశాడు. ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీలను అవుట్ చేసి షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత ట్రావిస్ హెడ్, స్మిత్ జోడీ నాలుగో వికెట్‌కు 242 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయగా.. ఇద్దరిని వరుసగా ఔవుట్ చేశాడు. స్మిత్‌ను రోహిత్ శర్మ క్యాచ్ పట్టగా.. వికెట్ కీపర్ రిషబ్ పంత్ చేతికి హెడ్ చిక్కాడు. అలాగే, మిచెల్ మార్ష్ ఇచ్చిన క్యాచ్ బుమ్రా ఒడిసిపట్టాడు.

### ప్రసన్నను అధిగమించిన మిస్టరీ బౌలర్

మూడోరోజు సైతం బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మిచెల్ స్టార్క్.. బుమ్రా బౌలింగ్‌లో పంత్‌కి క్యాచ్ అవుట్ అయ్యాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు బుమ్రా అత్యధికంగా వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 18 వికెట్లు తీశాడు. మిస్టరీ బౌలర్ స్పెల్ బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో టీమిండియా బౌలర్ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. ఇంతకు ముందు జనవరి, 1968లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 104 పరుగులకు ఆరు వికెట్లు తీసిన ఎరపల్లి ప్రసన్నను అధిగమించాడు.

### ఆస్ట్రేలియా గడ్డపై 50 వికెట్లు..

ఆస్ట్రేలియా పర్యటనలో జస్ప్రీత్ బుమ్రా 50 టెస్ట్ వికెట్ల ఫీట్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై బుమ్రా కంటే ఉమేశ్ యాదవ్ ఎక్కువ వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. ఉమేశ్ 17 మ్యాచ్‌ల్లో 53 వికెట్లు తీశాడు. బుమ్రా కేవలం 10 మ్యాచ్‌ల్లోనే 50 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. ఈ ఫాస్ట్ బౌలర్ సగటు 17.62 కాగా.. కపిల్‌దేవ్ రికార్డును సైతం అధిగమించే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో కపిల్ దేవ్ 51 వికెట్లు పడగొట్టాడు. ఈ మూడో టెస్ట్‌లోనే ఉమేశ్, కపిల్ దేవ్‌ను అధిగమించే ఛాన్స్ ఉన్నది.



# విలియమ్సన్ సెంచరీ

ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టుపై న్యూజిలాండ్ మరింత పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 136/3తో మూడో రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కివీస్ 453 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్(156) సెంచరీతో కదంతొక్కగా, మిచెల్(60) ఆకట్టుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఉతికిఆరేస్తూ విలియమ్సన్ టెస్టుల్లో 33వ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. 658 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్ ఆట ముగిసే సరికి 18 పరుగులకు 2 వికెట్లు కోల్పోయింది.

# ఒడిశా రన్నరప్ తరుణ్




భువనేశ్వర్ వేదికగా జరిగిన ఒడిశా మాస్టర్స్ సూపర్-100 టోర్నీలో తెలంగాణ యువ షట్లర్ మన్నెపల్లి తరుణ్ రన్నరప్‌గా నిలిచాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో తరుణ్ 18-21, 16-21 తేడాతో రిత్విక్ సంజీవి చేతిలో ఓటమిపాలయ్యాడు.

## కేతన్ డబుల్ ధమాకా అండర్-14 క్రికెట్‌లో 235 పరుగులు



అండర్-14 బాలుర వన్డే నాకౌట్ క్రికెట్ టోర్నీలో గున్న కేతన్‌కుమార్ యాదవ్ సత్తా చాటాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషం (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో సోమవారం సెయింట్ ఆంటోనీ హైస్కూల్‌తో జరిగిన మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ బ్యాటర్ కేతన్ డబుల్ సెంచరీ(136 బంతుల్లో 235, 26ఫోర్లు, సిక్స్)తో కదం తొక్కాడు. కెప్టెన్ కేతన్ ద్విశతకం ధాటికి మహబూబ్‌నగర్ 47 ఓవర్లలో 468/3 భారీ స్కోరు సాధించింది. కేతన్‌తో పాటు శ్రీహర్షిత్ (75 నాటౌట్), ఆకారం హర్షిత్(62), సాయిరాం (32), మాలిమ్ అర్హాన్(30) రాణిం చగా, 34 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చాయి. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఆంటోనీ హైస్కూల్.. మహబూబ్‌నగర్ బౌలర్ల ధాటికి 11.1 ఓవర్లలో కేవలం 23 పరుగులకే కుప్ప కూలి 445 పరుగుల తేడాతో భారీ ఓటమి మూటగట్టుకుంది. ఇందులో 8 పరుగులు ఎక్స్ ట్రాల రూపంలోనే రాగా, బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. సోహైల్ 7 వికెట్లతో విజృంభించాడు. కేతన్ ప్రస్తుతం జడ్చర్ల స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతు న్నాడు.

## విజేత ఉస్మానియా ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ


ఆల్‌ఇండియా మహిళల ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నీలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు టైటిల్‌తో మెరిసింది. సోమవారం మణిపాల్ యూనివర్సిటీ వేదికగా జరిగిన ఫైనల్లో ఓయూ 2-1తో మద్రాస్ యూనివర్సిటీపై విజయం సాధించింది. తొలుత జరిగిన సింగిల్స్‌లో శ్రీమన్యరెడ్డి 6-2, 0-6, 3-6తో లక్ష్మిప్రభ చేతిలో ఓడింది. మరో సింగిల్స్‌లో సామా చెవికారెడ్డి 6-2, 6-4తో అభిజ్ఞపై గెలిచింది. డబుల్స్‌లో ఓయూ ద్వయం సౌమ్య, చెవికారెడ్డి 12-10, 6-2తో లక్ష్మి ప్రభ, అనన్యపై గెలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నారు.



## ఇంకా సెట్స్ మీదకు వెళ్ళలేదు.. అప్పుడే ఇంటర్నేషనల్ డిస్కషన్స్ ఆ.!

అఫీషియల్ అప్‌డేట్స్ లేకపోయినా.. మహేష్, రాజమౌళి సినిమాకు సంబంధించి ఏదో ఒక వార్త ట్రెండింగ్‌లో కనిపిస్తూనే ఉంది. ఇంకా సెట్స్ మీదకు కూడా వెళ్లని ఈ సినిమా గురించి అంతర్జాతీయ స్థాయిలో డిస్కషన్ జరుగుతోంది. ఇంత క్రేజ్ ఉన్న ఈ సినిమా ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది..? అస్సలు జక్కన్న, మహేష్ ప్రజెంట్ ఏం చేస్తున్నారు.? గుంటురు కారం రిలీజ్ తరువాత షార్ట్ బ్రేక్ తీసుకున్న మహేష్, వెంటనే నెక్ట్ మూవీ వర్క్ షురూ చేశారు. రాజమౌళి దర్శకత్వంలో ఓ గ్లోబల్ మూవీ ప్లాన్ చేసిన సూపర్ స్టార్, ఆ సినిమా కోసం మేకోవర్ అయ్యే పనిలో ఉన్నారు. ట్రిపులార్ రిలీజ్ తరువాత ఎక్కువ రోజులు ఆ సినిమా ప్రమోషన్స్ మీదే గడిపిన జక్కన్న కూడా లాంగ్ బ్రేక్ తరువాత పూర్తిగా మహేష్ మూవీ మీదే వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతానికి ఎస్ఎస్ఎంబీ 29గా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సంబంధించి, స్క్రిప్ట్ వర్క్ కూడా ఫైనల్ స్టేజ్‌లో ఉంది. ప్రీ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. రీసెంట్‌గా లొకేషన్ కూడా ఫైనల్ చేశారు రాజమౌళి.

## గ్లోబల్ రేంజ్ లో సమంత జోరు.!



సిల్వర్ స్క్రీన్ మీద స్పీడు తగ్గించినా.. డిజిటల్‌లో మాత్రం నెవ్వర్ బిఫోర్ రేంజ్‌లో దూసుకుపోతున్నారు స్టార్ హీరోయిన్ సమంత. లేటెస్ట్ వెబ్ సిరీస్‌తో రికార్డులు తిరగరాస్తున్న ఈ బ్యూటీ, రీజినల్ కంటెంట్‌కు ఇంటర్నేషనల్ అప్పీల్ ఉంటుందని మరోసారి ప్రూవ్ చేశారు. కొద్ది రోజులుగా వెండితెర మీద స్పీడు తగ్గించిన సమంత, సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు. సినిమాలతో పాటు డిజిటల్ ప్రాజెక్ట్స్‌లోనూ నటిస్తూ అలరిస్తున్నారు. రీజినల్ కంటెంట్‌కు ఇంటర్నేషనల్ అప్పీల్ ఉంటుందని మరోసారి ప్రూవ్ చేశారు. కొద్ది రోజులుగా వెండితెర మీద స్పీడు తగ్గించిన సమంత, సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు.



## సరికొత్త సినిమాలతో క్రిస్మస్ సందడి మొదలు..
# ఏంటా మూవీస్.?

క్రిస్మస్ పండగ అంటే సినిమా సందడి కూడా పక్క. ఈసారి వరుస చిత్రాలు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యాయి. గత రెండు వారాలుగా బాక్సాఫీస్ వద్ద 'పుష్పరాజ్' హవా కనిపిస్తుంది. ఇప్పుడు మరికొన్ని సరికొత్త చిత్రాలు క్రిస్మస్ సందర్భంగా థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమయ్యాయి. ఆ మూవీ ఏంటి.? ఎప్పుడు రానున్నాయి.? ఈరోజు తెలుసుకుందాం.. రండి.. అల్లరి నరేశ్, అమృత అయ్యర్ జంటగా సుబ్బు మంగదేవి తెరకెక్కించిన చిత్రం 'బచ్చల మల్లి'. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రియదర్శి హీరోగా, రూప కొడువాయూర్ హీరోయిన్?గా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న ఈ కామెడీ రొమాంటిక్ చిత్రం డిసెంబరు 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. కన్నడ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తూ దర్శకత్వం వస్తున్న ఫాంటసీ చిత్రం 'యూఐ'. లహరి ఫిల్మ్స్, జి.మనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కేపీ శ్రీకాంత్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరు 20న క్రిస్మస్ కానుకగా పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ విడుదల కానుంది. సూరి, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'విడుదల'కి కొనసాగింపుగా వస్తున్న చిత్రం 'విడుదల పార్ట్ 2'. వెట్రిమారన్ రూపొందించింది ఈ పీరియాడికల్ మూవీ ఈ నెల 20న థియేటర్లలో సందడి చేయనుంది. వీటిపాటు ఓ హాలీవుడ్ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకులను అలరించనుంది. అదే డిస్నీ పిక్చర్స్ నిర్మించిన 'ముఫాసా: ది లయన్ కింగ్ '. ఇది 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్ ' సినిమాకి ప్రీక్వెల్. దీనికి మహేష్ వాయిస్ ఓవర్ ఇవ్వడంతో తెలుగు రాష్ట్రాల్లో దీని క్రేజ్ మరింత పెరిగింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020